నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

జోగులాంబ గద్వాల
వనపర్తి

ఆదివారం 8 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 8, 2023

JOGULAMBA GADWAL
WANAPARTHY

పేజీలు : 12
PAGES




శ్రీరంగాపూర్ మండలం నాగసానిపల్లిలో బీటీ రోడ్డును ప్రారంభిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

# వచ్చేది బీఆర్ఎస్ సర్కారే..

- రాష్ట్రంలో హంగ్ ఏర్పడడమనేది అవాస్తవం
- సీఎం కేసీఆర్ హయాంలో అందరికీ లబ్ధి
- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో విస్తృత పర్యటన
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభం

వివరాలు 8లో..

# సాగునీటితో రైతుల పాదాలు కడుగుతా..

- అచ్చంపేట ఎత్తిపోతలతో సస్యశ్యామలం చేస్తా..
- మంత్రి కేటీఆర్ పర్యటన తాత్కాలికంగా వాయిదా
- రెండు, మూడ్రోజుల్లో నిర్వహించేలా ఏర్పాట్లు
- విప్ గువ్వల బాలరాజు

సెంటర్ స్ప్రెడ్‌లో..

'పాలమూరు' ప్రాజెక్టు వద్ద జల దృశ్యం సాక్షాత్కారమవుతున్నది. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి గ్రావిటీ ద్వారా హెడ్‌రెగ్యులేటరీ మీదుగా.. టన్నెల్.. సర్జ్‌పూల్.. పంప్‌హౌస్ వరకు కొండలను తొలచుకొని.. పైపులను ఎగబాకుతూ కృష్ణమ్మ పారుతున్నది. డెలివరీ సిస్టర్న్‌ను ముంచెత్తుతూ హొయలు పోతున్నది. శుక్రవారం రాత్రి పంపింగ్‌ను ప్రారంభించగా.. నాలుగు రోజులపాటు కొనసాగుతుందని అధికారులు తెలిపారు. కొల్లాపూర్ సమీపంలోని నార్లాపూర్ వద్ద నిర్మించిన పీఆర్ఎల్ఐని గత నెల 16న సీఎం కేసీఆర్ జాతికి అంకితం చేసిన విషయం తెలిసిందే. రెండోసారి గత నెల 27వ తేదీన నీటి తోడివేత ప్రక్రియ మొదలుపెట్టి ఈనెల 2న మధ్యాహ్నం నిలిపివేశారు. నాలుగు రోజుల తర్వాత మళ్లీ మోటర్‌ను ఆన్ చేయడంతో లిఫ్ట్-1లో ఒక మోటర్ నీటిని ఎత్తిపోస్తున్నది. శనివారం సాయంత్రానికి అంజనగిరి రిజర్వాయర్‌లో 1.6 టీఎంసీలు చేరినట్లు నీటిపారుదల శాఖ డీఈ లోకిలాల్ తెలిపారు. ప్రాజెక్టు నీటిని చూసి సందర్శకులు మైమరిచిపోతుంటే.. రైతుల మోములో ఆనందం వెల్లివిరుస్తున్నది. *- కొల్లాపూర్, అక్టోబర్ 7*

# జలహాసం

- పీఆర్ఎల్ఐ మోటర్ ప్రారంభం
- నార్లాపూర్ వద్ద పంపింగ్ షురూ
- పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ

సెంటర్ స్ప్రెడ్‌లో..



నీటితో కళకళలాడుతున్న అంజనగిరి రిజర్వాయర్

అంజనగిరి రిజర్వాయర్‌కు జలకళ

రైతన్నల సంతోషం

1.6 టీఎంసీలకు చేరిన జలాలు

8

# ప్రతిపక్షాలను నమ్మొద్దు

- సొంత ప్రయోజనాల కోసం స్వార్థ రాజకీయాలు
- సబ్బండ వర్ణాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- సమాచార, గనుల శాఖల మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి
- మద్దూరు మండలంలో గురుకుల, హైస్కూల్ భవనానికి శంకుస్థాపన
- హాజరైన కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

# అభివృద్ధిని గుర్తించాలి

- కుల మతాలకు అతీతంగా సంక్షేమ పథకాల అమలు
- ఎన్నికల వేళ మాయమాటలు నమ్మి ఆగం కావొద్దు
- రైతుల ఆకలి తీర్చేందుకు మార్కెట్ యార్డుల్లో ఉచిత భోజనం
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- మహబూబ్‌నగర్ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

8



పాలమూరులో రెడ్డి సంఘం కన్వెన్షన్‌హాల్‌కు భూమిపూజ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, చిత్రంలో ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి

IV

## ఇద్దరు విద్యార్థులపై దాడి

- సెల్‌ఫోన్లు చోరీ చేశారనే అనుమానంతో చితక్కొట్టిన తోటి విద్యార్థులు



మద్దూర్‌లో గురుకుల పాఠశాల భవనానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి